ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మెదక్
20
బుధవారం 16 ఆగస్టు 2017



హరితహారం కార్యక్రమంపై విద్యార్థుల ప్రదర్శిస్తున్న నృత్యం



ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో మాట్లాడుతున్న ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి



సమగ్రాభివృద్ధే ధ్యేయం

- జిల్లాలో పెద్దఎత్తున సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు
- జిల్లా కేంద్రంలో రూ.47 కోట్లతో రోడ్ల విస్తరణ
- బహిరంగ మలవిసర్జన రహిత పట్టణంగా మెదక్
- నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి శిక్షణ
- డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి
- ఇందిరాగాంధీ స్టేడియంలో అంబరాన్నంటిన సంబరాలు
- 85 మందికి ఉత్తమ సేవా పత్రాలు ప్రదానం
- సమరయోధుల కుటుంబాలకు సత్కారం
- ఆకట్టుకున్న శకటాలు, విద్యార్థుల కళా ప్రదర్శనలు

జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. శాసనసభ ఉప సభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తర్వాత వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శనను, పలు శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉప సభాపతితో పాటు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ భారతీ హోళికేరి, ఎస్పీ చందనాదీప్తి, మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, అధికారులు, పోలీసులు, ప్రభుత్వ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

5



జెండా వందనం చేస్తున్న ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి, కలెక్టర్ భారతీ హోళికేరి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎస్పీ చందనాదీప్తి తదితరులు

ప్రాణమున్నంత వరకు ప్రజాసేవలోనే

మాజీ మంత్రి సునీతారెడ్డి ● నర్సాపూర్‌లో లక్ష్మారెడ్డి 18వ వర్ధంతి

4

కులవృత్తుల అభివృద్ధికి అహర్నిశలు కృషి

- చేనేత వృత్తుల అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1200 కోట్లు కేటాయించాం
- అందరికీ సమన్యాయం చేస్తున్న ప్రభుత్వం
- రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గుండు సుధారాణి

4



మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గుండు సుధారాణి

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని దుర్మరణం

- విషాదాన్ని నింపిన స్వాతంత్ర్య వేడుకలు
- ముస్లాపూర్ గ్రామం వద్ద గల 161వ జాతీయ రహదారి పై ప్రమాదం



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విద్యార్థి సుమలత

3

గోల్కొండ కోటలో వేడుకకు హాజరైన ప్రముఖులు



ఎంపీ కవిత, తదితరులు





జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్



రాజీవ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి తదితరులు



వేదికపై ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో డీజీపీ అనురాగ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్‌పీ సింగ్



జెండా ఊంచా రహే హమారా..

గోల్కొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

చారిత్రక గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు జెండావిష్కరణ చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు విభాగాల అధిపతులు ఈ వేడుకకు హాజరయ్యారు.







గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన పలు విభాగాల అధిపతులు, ఎంపీలు జితేందర్ రెడ్డి, కేశవరావు, కేంద్ర మంత్రి దత్తాత్రేయ తదితరులు



విశిష్ట సేవా పురస్కారాలు సాధించిన ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, ప్రవీణ్‌కుమార్, వాకాటి కరుణ, ఎండీ షఫీవుల్లా, ఇతర అధికారులు





ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్, ఘంటా చక్రపాణి తదితరులు

జెండా ఆవిష్కరణలో అపశ్రుతి

- మనోహరాబాద్‌లో తలకిందులుగా జాతీయ పతాకం
- గుర్తించి సరిచేసిన అధికారులు

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రమైన మనోహరాబాద్ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. జాతీయ పతాకాన్ని తలకిందులుగా ఎగురవేశారు. సర్పంచ్ సంతోష జెండా ఆవిష్కరణ చేయగానే అక్కడున్న కొంత మంది సిబ్బంది జెండా తిరగబడి ఉండడం గుర్తించారు. ఈ విషయాన్ని సర్పంచ్‌కు తెలియజేశారు. వెంటనే సరిచేసి మరోసారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పంచాయతీ పాలకవర్గం, అధికారుల తీరుపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేశారు. జెండా కట్టే సమయంలో ఇంత అజాగ్రత్తగా ఉంటే ఎలా అని పలువురు ప్రశ్నించారు.

జాతీయ గీతం ఆలపించని పాఠశాల సిబ్బంది

మనోహరాబాద్‌లోని జేఎంజే చర్చి పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్న సిబ్బంది జాతీయ గీతం ఆలపించలేదు. జెండాను ఆవిష్కరించిన అనంతరం మా తెలుగు తల్లికి మల్లె పూదండ పాట పాడారు. జాతీయ గీతం పాడాలని స్థానికులు స్కూల్ నిర్వాహకులు కోరారు. కార్యక్రమం చివరలో పాడతామని సిబ్బంది చెప్పినట్లు తెలిసింది. జాతీయ గీతం ఆలపించని విషయాన్ని కొందరు ఎంఈవో నర్సింలుకు ఫిర్యాదు చేశారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి' ఎంఈవోను సంప్రదించగా ఫిర్యాదు వచ్చిన మాట వాస్తవమేనని, విషయం తెలుసుకోడానికి ప్రయత్నిస్తే ఎవరూ అందుబాటులో రాలేదన్నారు. బుధవారం విచారణ జరుపుతామని ఆయన పేర్కొన్నారు.

జీవితంపై విరక్తితో యువతి ఆత్మహత్య

కల్హేర్: జీవితంపై విరక్తి చెందిన యువతి చాకలి రాజమణి(25) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కల్హేర్ ఎస్ఐ ఏడుకొండలు మంగళవారం తెలిపాడు. కల్హేర్‌కు చెందిన చాకలి శంకర్ కూతురు అయిన రాజమణి చిన్నప్పుడు అగ్ని ప్రమాదంలో సగం తల వెంట్రుకలు కాలి పోవడంతో ఇక తనకు పెళ్లి ఎవరూ చేసుకోరనే బెంగతో సోమవారం రాత్రి ఇంట్లోనే పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. మృతురాలి తండ్రి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపాడు.

సమావేశాన్ని బహిష్కరించిన విద్యార్థులు

హుస్నాబాద్ రూరల్: మండలంలోని పోతారం(ఎస్) ఉన్నత పాఠశాలలో క్రీడా మైదానంకోసం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం సమావేశాన్ని బహిష్కరించారు. మంగళవారం పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు కొందరు గ్రామస్తులు పేర్కొనడంతో విద్యార్థులు ఇంటికి వెళ్లిపోయారు. క్రీడా మైదానం లేకపోవడంతో ప్రతిభ ఉన్న చిన్నారులు ఆటలకు దూరమవుతున్నారని స్థానికులు తెలిపారు.

పంట నష్టం చేసిన వారిపై ఫిర్యాదు

కంగ్టి: పాత కక్షలను దృష్టిలో పెట్టుకుని ఏపుగా పెరిగిన పత్తి పంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం మండల పరిధిలోని చాప్టా(కె) గ్రామానికి చెందిన బాధితురాలు మహాదేవి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తిమ్మానగర్ గ్రామానికి చెందిన మాశెట్టి శంకర్, అతని సోదరుడు రాజు కలిసి వ్యవసాయ భూమి విషయంలో పాత కక్షలు దృష్టిలో ఉంచుకొని కష్టపడి సాగు చేసిన ఎకరా పత్తి పంట ను పూర్తిగా పీకేశారని పేర్కొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మల్లెపల్లి సోమిరెడ్డి

రామచంద్రాపురం: వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగ పర్చుకోవాలని రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, తెల్లాపూర్ సర్పంచ్ మల్లెపల్లి సోమిరెడ్డి అన్నారు. మంగళవారం తెల్లాపూర్ గ్రామంలో మాక్స్ క్యూర్ ఆసుపత్రి మాదాపూర్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశా రు. ఈ సందర్భంగా రోగులకు బీపీ, షుగర్ వంటి వ్యాధులకు రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు గుండెకు సంబంధించి ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. గ్రామానికి చెందిన సుమారు 350 మంది రోగులు వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. మ్యాక్స్ క్యూర్ సంస్థను ఇతర కార్పొరేట్ సంస్థలు ఆదర్శంగా తీసుకుని వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం వైద్యులు డాక్టర్ శివానంద్, ఆసుపత్రి ఉపాధ్యక్షులు డాక్టర్ రంగారావు, జీఎం రవికుమార్, ఏజీఎం వెంకటరమణ, మేనేజర్ సతీష్‌చారి మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ కార్డు, తెల్ల రేషన్‌కార్డుపై రోగులకు ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు, శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మట్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఉపసర్పంచ్ రాగం దేవేందర్ యాదవ్, వార్డు సభ్యులు శ్రీపాల్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, జి.సాగర్, ప్రభాకర్‌యాదవ్, కృష్ణ, ఇంద్రారెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

విషాదం నింపిన స్వాతంత్ర్య దినోత్సవం

- రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని దుర్మరణం
- శోకసంద్రంలో ముస్లాపూర్



మృతి చెందిన విద్యార్థి సుమలత

అల్లాదుర్గం: ఆనందంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఇంటికి వెళుతున్న క్రమంలో వాహన రూపంలో మృత్యువు వెంటాడి చిన్నారిని బలికొంది. ఈ సంఘటన మంగళవారం అల్లాదుర్గం మండలం ముస్లాపూర్ గ్రామం వద్ద చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన సుమలత(10) స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో ఐదో తరగతి చదువుతోంది. అయితే గ్రామంలో పలు చోట్ల నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంది. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు తన సోదరి సునిత తో వెళ్లింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ముగియ డంతో ఇంటికి బయలుదేరింది. ఈ క్రమంలో పాఠశాల సమీపంలో ఉన్న జాతీయ రహదారిని దాటుతుండగా జోగిపేట నుంచి అల్లాదుర్గం వైపు వెళుతు న్న కారు ఢీ కొట్టింది. దీంతో బాలికకు తీవ్రగాయాల య్యా యి. చిన్నారిని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. ఈ మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తన కూతురు ఎంతో ఉత్సాహంగా ఆడుతు, పాడుతు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని అదే ఉత్సాహం తో ఇంటికి తిరిగి వస్తుందని భావించామని కానీ కానరాని లోకానికి వెళుతుందని ఊహించలేక పోయామని తల్లిదండ్రులు బోరున విలపించారు. సుమలత మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి: హరీశ్

సిద్దిపేట కల్చరల్: పట్టణ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట కలెక్టరేట్‌లో జేసీ పద్మాకర్‌తో కలిసి వివిధ శాఖల అధికారులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని మెదక్ రోడ్డులో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. మెదక్ రోడ్డులో రోడ్డ విస్తరణ, డివైడర్ల నడుమ చెట్ల పెంపకం, డివైడర్లపై ప్రస్తుతమున్న డ్రిప్ ఇరిగేషన్‌పై సంబంధిత అధికారులతో సమీక్షించి పనుల వివరాలు తెలుసుకున్నారు. డివైడర్‌పై పూల మొక్కలు నాటుతూ పట్టణానికి వస్తే తెస్తున్న దృష్యాపక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామలక్ష్మికి మంత్రి సూచించారు. ఇప్పటికే హైదరాబాద్ రోడ్డు డివైడర్లపై 8 కి.మీ. వరకు డ్రిప్ పనులు పూర్తయ్యాయని, మరో 4 కి.మీ. మేర పనులు కొనసాగుతున్నాయని ఉద్యానవన శాఖ, మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు మంత్రికి తెలిపారు.

సిద్దిపేటను ఆరోగ్య జిల్లాగా మార్చుతా





విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న మంత్రి, సమావేశంలో మాట్లాడుతున్న హరీశ్‌రావు

- వివిధ పనుల కోసం వచ్చే వారికి రూ.5 కే భోజనం అందిస్తాం
- మెడికల్ కళాశాల వస్తే ఇంత ఈర్ష్యా?
- మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట కల్చరల్: పేదలకు కార్పొరేట్ స్థాయికి మించి వైద్యం అందించి సిద్దిపేటను ఆరోగ్య జిల్లాగా మారుస్తానని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలోని ఎన్జీవో భవన్‌లో ఇటీవల పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల పంపిణీ, సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో మార్పు కనబడుతున్నదని, పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయనన్నారు. నాణ్యమైన విద్యనందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 500లకు పైగా రెసిడెన్షియల్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రైవేటు పాఠశాలల నుంచి టీసీలు తీసుకొని ఆ రెసిడెన్షియల్‌లలో విద్యార్థులు అడ్మిషన్ పొందుతున్నారన్నారు. అడ్మిషన్లు ఎక్కువ కావడంతో ప్రభుత్వ పాఠశాలల్లో 'నో అడ్మిషన్' బోర్డును కూడా ఏర్పాటు చేస్తున్నారన్నారు. రెసిడెన్షియల్‌లలో అన్ని రకాల సదుపాయాలు కల్పించడమే దీనికి కారణమన్నారు. కాగా, జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్త వచ్చే ప్రజలకు 'హరే రామ హరే కృష్ణ' ట్రస్టు సహకారంతో రూ.5 కే భోజనం అందిస్తామన్నారు. సిద్దిపేటలో మెడికల్ కళాశాల ఏర్పడనుండటంతో కొందరు నాయకులు దొంగ దీక్షలు చేస్తున్నారని పరోక్షంగా కాంగ్రెస్ నాయకులను విమర్శించారు. ప్రభుత్వంలో ఉండి ఏమీ సాధించలేనివారు నేడు దీక్షలతో రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. వైద్యంలో మెరుగైన వైద్యం అందించేందుకు రెండు రోజుల్లో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. తద్వారా కిడ్నీ వ్యాధిగ్రస్తులు హైదరాబాద్‌కు వెళ్లి ఖర్చులపాలు కాకుండా సిద్దిపేటలోనే ఉచితంగా డయాలసిస్ చేయించుకోవచ్చన్నారు. సిద్దిపేట జిల్లా ఆస్పత్రిని 300 పడకలకు పైగా ఏర్పాటుచేసి, ఎల్లప్పుడు 25 మంది వైద్యులు అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. రోడ్లపై నాటిన మొక్కలను సంరక్షించేందుకు ఎన్జీవోలు ఒక రోడ్డును దత్తత తీసుకోవాలని కోరారు. గ్రీన్, క్లీన్ పట్టణంగా మార్చేందుకు సహకరించాలన్నారు. ఎన్జీవో భవన నిర్మాణం కోసం తన వంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం ఎన్జీవో భవన్ నూతన కార్యవర్గంచే ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రాజనర్సు, ఎన్జీవో భవన్ నాయకులు పరమేశ్వర్, అంజయ్య, శ్రీనివాస్, రాజేశం, శ్రీహరి, జాకీర్‌హుసేన్, జగన్నాథం, యాదగిరి, విక్రం, సురేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు సాయిరాం, శేషు పాల్గొన్నారు.

అరవై ఏళ్లల్లో చేయని అభివృద్ధి చేశాం

సిద్దిపేట రూరల్: అరవై ఏళ్లలో జరగని అభివృద్ధిని మూడేళ్లలోనే చేసి చూపించామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సిద్దిపేట జిల్లా రాష్ట్రానికి అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచిందన్నారు. కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో మంత్రి పాల్గొన్నారు. సీఎం కేసీఆర్, కేవీ రమణాచారి లాంటి గొప్ప వ్యక్తులను అందించిన కళాశాలగా గుర్తింపు ఉందన్నారు. కాగా, రూ.2కోట్లతో విద్యా సంస్థల్లో వసతులు కల్పించమన్నారు. అనంతరం కోమటి చెరువు వద్ద చేపల పెంపకంపై మత్స్య శాఖ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. 70శాతం సబ్సిడీపై చేపలను, వాటికి కావాల్సిన ఎరువులను ప్రభుత్వం అంది స్తుందన్నారు. రూ.2కోట్లతో సిద్దిపేటలో చేపల హోల్ సెల్ మార్కెట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రాణమున్నంత వరకు ప్రజాసేవలోనే

- మాజీ మంత్రి, డీసీసీ అధ్యక్షురాలు సునీతారెడ్డి
- నర్సాపూర్‌లో లక్ష్మారెడ్డి 18వ వర్ధంతి
- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి సునీతారెడ్డి

నర్సాపూర్: రక్తదానం మరెందరికో ప్రాణదానమని, ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని మాజీ మంత్రి, డీసీసీ అధ్యక్షురాలు సునీతారెడ్డి అన్నారు. ఆమె భర్త లక్ష్మారెడ్డి 18వ వర్ధంతి సందర్భంగా నర్సాపూర్‌లోని లయన్స్ భవనంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ యూనిట్ రక్తం ఆపదలో ఉన్న నలుగురి ప్రాణాలను కాపాడుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏటా ఏర్పాటుచేసే రక్తదాన శిబిరంలో రక్తాన్ని సేకరిస్తున్నట్లు చెప్పారు. తాను కూడా ప్రాణమున్నంత వరకు కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజాసేవ చేస్తానని సునీతారెడ్డి పేర్కొన్నారు. కష్టాల్లో వెన్నంటి ఉన్నవారిని ఎన్నడూ మరిచిపోనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా ప్రతినిధులు డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఆంజనేయులుగౌడ్, యూత్ కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, కొల్చారం జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నర్సాపూర్ సర్పంచ్ వెంకటరమణారావు, ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా, మాజీ ఎంపీపీలు లలిత, ఆంజనేయులు, యాదాగౌడ్, మండలాల అధ్యక్షులు మల్లేశం(నర్సాపూర్), ఎంసీ విఠల్(కౌడిపల్లి), నర్సింలు(వెల్దుర్తి), ఎంపీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, సురారం నర్సింలు, సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మల్లేశంగౌడ్, భరత్‌గౌడ్, రాజేష్, సురేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్ల ప్రదానం

గత మార్చిలో పదో తరగతిలో నర్సాపూర్ నియోజకవర్గంలో టాపర్‌తో పాటు ఆయా మండలాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెడల్స్, సర్టిఫికెట్ల ప్రదానం, నగదు బహుమతిని అందజేశారు.

చేనేత వృత్తిదారుల అభివృద్ధికి రూ.1200 కోట్లు

- రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సుధారాణి

చేగుంట: చేనేత వృత్తులపై ఆధారపడిన వారి అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1200 కోట్లు కేటాయించినట్లు రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, టీఆర్‌ఎస్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గుండు సుధారాణి తెలిపారు. మెదక్ జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేగుంటలోని వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఉచిత పద్మశాలి వివాహ పరిచయ వేదికకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బంగారు తెలంగాణ సాధనలో సీఎం కేసీఆర్ ముందుండి అన్ని వర్గాలు, కులాలకు చేయూతనిస్తున్నారన్నారు. కులవృత్తుల వారి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సీఎంకు ప్రత్యేక శ్రద్ధ ఉందని, వారి కోసం నూలు, రంగులపై సబ్సిడీ ఇస్తూ మంచి జీవితాన్ని గడిపేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. పద్మశాలి వివాహ వేదికను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ వేదికలో సుమారు 110 మంది గోత్రనామాలతో దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మ్యాడం బాబూరావు, కార్యవర్గ సభ్యుడు రాపోలు సుధాకర్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మ్యాకల జయరాములు, శ్రీనివాస్, బిక్షపతి, వెంకటేశ్, శ్రీరాములు, కిషన్, చేగుంట మాజీ సర్పంచ్ మ్యాకల నర్సింలు, పంచాక్షరి, స్వర్గం సిద్దిరాములు, వెంకటేశ్, వివిధ గ్రామాల పద్మశాలీలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.



ఉచిత వివాహ పరిచయ వేదికలో మాట్లాడుతున్న గుండు సుధారాణి

దొరలదే.. ఇసుక మాఫియా!

- రాష్ట్రంలో కొనసాగుతున్నది గడీల పాలన
- బలవంతపు భూ సేకరణను సహించం
- తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి
- ముఖ్యమంత్రి కేసీఆర్ ముక్కును నేలకు రాయక తప్పదు
- హిట్లర్ లాంటి నియంతలను చూశాం.. కేసీఆర్ ఓ లెక్కా!
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

తొగుట: తెలంగాణలో ఇసుక మాఫియాను నడిపిస్తున్నది దొరలేనని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. తొగుట మండలం వేములఘాట్ గ్రామంలో మల్లన్నసాగర్‌కు వ్యతిరేకంగా ఆ గ్రామస్థులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మంగళవారం నాటికి 437వ రోజుకు చేరాయి. ఈ దీక్షలకు వంటేరు ప్రతాప్‌రెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంలు సంఘీభావం ప్రకటించారు. ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తనయుడు మంత్రి కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో అక్కడి వాగులో నుంచి రోజూ వందల లారీల ఇసుకను హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్నది సంపత్‌రావు, హన్మంతరావు, మురళీధర్‌రావు, రాజయ్య దొరలేనని ఆరోపించారు. ఇసుక మాఫియాను అడ్డుకున్న రైతులపై లారీలు ఝుళిపించి, అక్రమ కేసులు బనాయించి, వారిని జైలుకు పంపిన ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తెలంగాణ వస్తే ధర్నాలు ఉండవని ఆనాడు మాట్లాడిన కేసీఆర్ నేడు చేస్తున్నది ఏమిటని ప్రశ్నించారు. ప్రజావ్యతిరేకతను, ప్రజలకు, పక్క రాష్ట్రాలకు, ఢిల్లీకి తెలియకుండా గొప్పగా మేనేజ్ చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ దొర కాబట్టి, గడీల పుట్టిండు కాబట్టి గడీల హుకుంను ప్రగతి భవన్‌లో కూర్చుని తెలంగాణ ప్రజలపై అమలు చేస్తున్నారన్నారు. గడీల పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజాసంఘాలు, మేధావులు, అన్ని పార్టీల నాయకులు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రాజెక్టుల పేరుతో భూసేకరణ కోసం రైతులను పక్కనబెట్టి ప్రాంతానికొక రకంగా భూములకు విలువలు కట్టడం హేయమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రాజెక్టులు కట్టాలని లేదని, ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కమీషన్లు దండుకోవడానికి రూ.2లక్షల కోట్లు ఖర్చుచేస్తూ ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో 2019 ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావాలని కేసీఆర్ కొత్త డ్రామాలకు తెర తీస్తున్నారన్నారు.

వేములఘాట్ రైతులకు అండగా ఉంటూ ఎంతటి త్యాగాలకైనా వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ తప్పుచేసిన సీఎం కేసీఆర్ దిగివచ్చి నేలకు ముక్కురాయక తప్పదన్నారు. హిట్లర్‌లాంటి నియంతలను చూశాం, ముఖ్యమంత్రి కేసీఆర్ ఓ లెక్కా అన్నారు. చేతకాని అసమర్థ నాయకులకే కోపాలు ఎక్కువగా వస్తాయని ఆయన ఎద్దేవా చేశారు. డబ్బును కోర్టులో డిపాజిట్ చేసైనా భూమిని స్వాధీనం చేసుకుని ప్రాజెక్ట్ కట్టితీరుతామనడం బెదిరింపులేనన్నారు. సంతకం పెట్టనంత కాలం మీ భూములను ఎవ్వరూ లాక్కోలేరని రైతులకు ధీమా కల్గించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న వేములఘాట్ రైతులు దేశానికి దిక్సూచి అని కొనియాడారు. ధైర్యంగా ఉండండి తలుపులింకా మూసుకుపోలేదని, మీపోరాటానికి సంపూర్ణ మద్దతిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి, నాయకులు యాదవరెడ్డి, జయరాజ్, భాస్కర్, రేవంత్‌కుమార్, వెంకట్ ఉన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే నేరమా?

గజ్వేల్‌అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించడమే నేరమా అని సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రశ్నించారు. గజ్వేల్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కోదండరాంను అకారణంగా అరెస్టు చేయడమేమిటని ప్రశ్నించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో క్రియాశీలపాత్ర పోషించిన కోదండరాంకే ఈ పరిస్థితి ఉంటే సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటన్నారు. వేములఘాట్ రైతులకు కమ్యూనిస్టు భూతం పట్టిందని సీఎం అనడం ఏమిటని? చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కమ్యూనిస్టులు చేస్తున్న నేరమా అని వీరభద్రం ప్రశ్నించారు. ఆయన వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకట్, జిల్లా నాయకులు జంగం నాగరాజు, జయరాజు, గోపాలస్వామి, రేవంత్‌కుమార్, ఎల్లయ్య, రాజు, అరవింద్, యాదగిరి తదితరులున్నారు.





వేములఘాట్ దీక్షలకు సంఘీభావం ప్రకటించి మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి, తమ్మినేని వీరభద్రం

జగ్గారెడ్డీ.. దొంగ దీక్షలు మానుకో

- ప్రజలను తప్పుదోవ పట్టిస్తే పుట్టగతులుండవ్
- హంగామా కోసమే ఫ్లెక్సీలు, కరపత్రాలు
- టీఆర్‌ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు మురళీధర్‌యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎర్రగొల్ల మురళీధర్‌యాదవ్

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి పట్టణానికి మెడికల్ కళాశాల మంజూరు కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చేపట్టిన దొంగ దీక్షను ప్రజలు గమనిస్తున్నారని టీఆర్‌ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎర్రగొల్ల మురళీధర్‌యాదవ్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ గెస్ట్‌హౌస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆందోళనలు, దొంగ దీక్షలతో సమస్యలు పరిష్కారం కావన్న విషయాన్ని జగ్గారెడ్డి గుర్తించాలని హితవు పలికారు. ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలను తప్పుదారి పట్టిస్తే పుట్టగతులుండవని హెచ్చరించారు. పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన జగ్గారెడ్డి 2013లో సంగారెడ్డికి మెడికల్ కాలేజీ మంజూరు చేయించాలని అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి దరఖాస్తు పెట్టుకోగా "ప్లీజ్ ఎక్జామిన్" అని ఎండార్స్ చేశారని గుర్తు చేశారు. దరఖాస్తుపై "ప్లీజ్ ఎక్జామిన్" అని ఎండార్స్ చేసినంత మాత్రాన జగారెడ్డి మెడికల్ కళాశాల సంగారెడ్డికి మంజూరైందని తెలపడం అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ ఆ కళాశాలను ఎందుకు సాధించలేక పోయిందని ఆయన ప్రశ్నించారు. పదేళ్లలో ముగ్గురు ముఖ్యమంత్రులను సంగారెడ్డికి తీసుకొచ్చిన జగ్గారెడ్డి మెడికల్ కాలేజీని మంజూరు చేయించకపోగా, టీఆర్‌ఎస్‌పై దుష్ప్రచారం చేయడం అవివేకమన్నారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకుని మెడికల్ కళాశాల మంజూరు చేయించాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి హరీశ్‌రావుకు గతంలోనే ప్రతిపాదనలు అందజేశారన్నారు. కళాశాల ఏర్పాటు గురించి ఎమ్మెల్యే ఏనాడూ పట్టించుకోలేదని జగ్గారెడ్డి ఆరోపించడం అర్థరహితమన్నారు. తెలంగాణ ద్రోహి జగ్గారెడ్డిని, 2014లో ప్రజలు ఓడించడంతో జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని మురళీధర్‌యాదవ్ విమర్శించారు. పండుగల పేరిట పట్టణంలో ఫ్లెక్సీలు, ఏర్పాటుచేసి కరపత్రాలు పంచుతూ హంగామా సృష్టించడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. పండుగలను ప్రజలు జరపుకుంటే తానే జరుపుతున్నట్టు ఫ్లెక్సీలు, కరపత్రాలు ద్వారా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న టీఆర్‌ఎస్ ప్రభుత్వం 2019లో మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. టీఆర్‌ఎస్‌ను విమర్శిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ఈ సమావేశంలో టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌చారి, కంది మండల పార్టీ అధ్యక్షుడు చిల్వేరి ప్రభాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల నర్సింలు, ఏఎంసీ చైర్మన్ కొండల్‌రెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, మందుల శివలక్ష్మి, టీఆర్‌ఎస్ నాయకులు డాక్టర్ శ్రీహరి, కసిని విజయ్‌కుమార్, హరికిషన్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధే ధ్యేయం

జిల్లాలో పెద్దఎత్తున సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు • జిల్లా కేంద్రంలో రూ.47 కోట్లతో రోడ్ల విస్తరణ
బహిరంగ మలవిసర్జన రహిత పట్టణంగా మెదక్ • నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి శిక్షణ
స్వాతంత్ర్య దిన వేడుకల్లో డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి • ఇందిరాగాంధీ స్టేడియంలో అంబరాన్నంటిన సంబరాలు
85 మందికి ఉత్తమ సేవా పత్రాలు ప్రదానం సమరయోధుల కుటుంబాలకు సత్కారం
ఆకట్టుకున్న శకటాలు, విద్యార్థుల కళా ప్రదర్శనలు



గౌరవ వందనం స్వీకరిస్తున్న ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి వేదికపై ఎస్పీ, కలెక్టర్

ఆంధ్రజ్యోతి, మెదక్ : జిల్లా సమగ్రాభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహిస్తోందని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి చెప్పారు. జిల్లాను అభివృద్ధిలో అగ్రపథాన నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. మెదక్‌లోని ఇందిరాగాంధీ స్టేడియంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవాలు అంబరాన్నంటేలా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆమెతోపాటు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, కలెక్టర్ భారతిహోళికెరి, ఎస్పీ చందనా దీప్తి ఉన్నారు. అనంతరం పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను డిప్యూటీ స్పీకర్ వెల్లడించారు.

జిల్లా మీదుగా మూడు జాతీయ రహదారులు

మెదక్ జిల్లాలో రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని, జిల్లా మీదుగా మూడు జాతీయరహదారులు వెళ్తున్నాయని చెప్పారు. సుమారు 210 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులుగా మారబోరుతున్నాయని వివరించారు. వాటితో పాటు జిల్లా కేంద్రమైన మెదక్‌లో రూ.47 కోట్లతో ప్రధాన రహదారుల విస్తరణను చేపట్టామని, పనులు వేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. అక్కన్నపేట - మెదక్ రైల్వేలైన్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ పనులు కూడా త్వరలో ప్రారంభం కాబోతున్నాయని ఆమె చెప్పారు. భక్తుల కొంగు బంగారంగా విలసిల్లుతున్న ఏడుపాయల వన దుర్గాభవాని ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

సంక్షేమానికి ప్రాధాన్యం

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెరిగేందుకు ప్రారంభించిన కేసీఆర్ కిట్ ద్వారా ఎంతో మంది నిరుపేదలకు ప్రయోజనం కలుగుతోందని డిప్యూటీ స్పీకర్ తెలిపారు. జిల్లాలో 818 మంది గర్భిణులకు రూ.31.31 లక్షలు ఆర్థిక సాయం పంపిణీ చేసినట్లు చెప్పారు. 9 నుంచి 15 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలందరికీ తట్టు రూబెల్లా టీకాలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఐసీయూ, డయాలసిస్, రక్తనిధి కేంద్రాలు ఏర్పాటుకు పనులు జరుగుతున్నాయని, రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నర్సాపూర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిని 30 పడకల నుంచి వంద పడకలకు అప్‌గ్రేడ్ చేశామని, ఆస్పత్రి నిర్మాణం కూడా పూర్తయినందున త్వరలో దానిని ప్రారంభించబోతున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పీహెచ్‌సీల అభివృద్ధికి చర్యలను చేపడుతున్నట్లు చెప్పారు.

మిషన్ భగీరథ.. హరితహారం

ప్రతి ఇంటికి తాగునీరు అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ కింద మొదటి విడతలో రూ.116 కోట్లతో ఏడు మండలాల్లో పనులు చేపట్టగా, ఇప్పటికే తూప్రాన్, మనోహరబాద్ మండలాల్లో పనులు పూర్తయ్యాయని ఆమె తెలిపారు. రెండో విడత కింద రూ.178.47 కోట్లతో 14 మండలాలకు తాగునీరు అందించేందుకు ముమ్మరంగా పనులు సాగుతున్నాయని పేర్కొన్నారు. తరిగిపోతున్న అటవీ విస్తీర్ణం పెంచేందుకు ఉద్దేశించిన హరితహారంలో అందరూ భాగస్వాములవడం సంతోషంగా ఉందని డిప్యూటీ స్పీకర్ అన్నారు. మూడో విడత కింద జిల్లాలో రూ.1.48 కోట్ల మొక్కలు నాటాల్సి ఉండగా, ఇప్పటి వరకు 63 లక్షలు నాటడం పూర్తయిందన్నారు.

ఇతర కార్యక్రమాలు

గొర్రెల పంపిణీ కోసం జిల్లాలో 20,182 కుటుంబాలను గుర్తించగా 75 శాతం సబ్సిడీతో ఇప్పటి వరకు 1,456 యూనిట్లు పంపిణీ చేశామని చెప్పారు. గత ఏప్రిల్ నుంచి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ.51,000 నుంచి రూ.75,116 లకు పెంచామని, ఇప్పటివరకు జిల్లాలో 1,326 మంది లబ్ధిదారులకు నగదు అందజేసినట్లు పేర్కొన్నారు. గుడుంబా తయారీని మానుకున్న 56 మందిని గుర్తించి ఒక్కొక్కరికి రూ.2 లక్షలతో ఉపాధి కల్పిస్తున్నామన్నారు. మెదక్ పట్టణంలో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డిని నిర్మించుకుని బహిరంగ మల విసర్జన రహిత మున్సిపాలిటీగా ఈనెల 10న ప్రకటించినట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఎంప్లాయిమెంట్ జనరేషన్ పథకం కింద శిక్షణ ఇస్తున్నామని తెలియజేశారు. జిల్లాలోని శిక్షణ కేంద్రంలో ప్రస్తుతం 29 మంది శిక్షణ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఆపరేషన్ ముస్కాన్, స్మైల్ ద్వారా జిల్లాలో 294 మంది చిన్నారులకు విముక్తి కల్పించి పునరావాసం కల్పించినట్లు చెప్పారు. సులభతర బోధనా పద్ధతులను ప్రవేశపెడుతూ మల్టీగ్రేడ్-మల్టీ లెవల్ బోధనకు వంద పాఠశాలలను ఎంపిక చేసినట్లు తెలిపారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేలా 'లిటిల్ లీడర్-లిటిల్ టీచర్' వంటి వినూత్న కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ శ్రీకారం చుట్టిందన్నారు. బంగారు తెలంగాణ సాధనలో భాగంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రతి ఒక్కరిని డిప్యూటీ స్పీకర్ అభినందించారు.

రైతుకు సర్కారు భరోసా

వచ్చే ఖరీఫ్ నుంచి రైతులకు ఎకరాకు రూ.4 వేల చొప్పున సీఎం కేసీఆర్ అందివ్వనున్నారని, ఇందుకోసం మా భూమి - మాపంట కార్యక్రమం ద్వారా రైతు సమగ్ర సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల హామీ అమలులో భాగంగా ఇప్పటికే రుణమాఫీ పూర్తి చేశామని జిల్లాలోని 1,29,098 మంది రైతుల ఖాతాల్లో రూ.602 కోట్లు జమ చేశామన్నారు. పంట నష్టపోయిన రైతులకు రూ.17.64 పరిహారంగా చెల్లించామన్నారు. మిషన్ కాకతీయ కింద మూడు విడతల్లో 1,479 చెరువులను రూ.388 కోట్ల రూపాయలతో పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. వీటి ద్వారా అదనంగా 94,872 ఎకరాల విస్తీర్ణం సాగులోకి వచ్చిందని పేర్కొన్నారు. అంతే కాకుండా రూ.60 కోట్లతో ఘణపురం ఆనకట్ట ఎత్తు పనులు ప్రారంభించబోతున్నామని, ఇది పూర్తయితే మరో 26,500 ఎకరాలకు నీరందుతుందని తెలిపారు. ఈ ఏడాది 317 చెరువులు, 1,830 కుంటలలో 4.5 కోట్ల చేప పిల్లలను వదిలేందుకు చర్యలు చేపట్టామని, దీని వల్ల జిల్లాలో 11 వేల మత్స్య కుటుంబాలకు ఉపాధి దొరుకుతుందని అన్నారు.



కలెక్టరేట్‌లో జెండా ఎగురవేస్తున్న కలెక్టర్ భారతిహోళికేరి, మాట్లాడుతున్న అదనపు ఎస్పీ రాంచంద్రారెడ్డి

అంబరమంటిన స్వాతంత్ర్య సంబరం

• కలెక్టరేట్‌లో జెండాను ఆవిష్కరించిన కలెక్టర్ భారతిహోళికేరి

మెదక్ రూరల్ : 71 వసంతాల స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఊరూ వాడా.. పల్లె పట్నం.. వీధివీదినా జెండా పండుగ సంబరంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేసీ సురేష్‌బాబు, డీఆర్‌డీఏ సీతా రామారావు, డీఆర్‌వో రామానుజాచార్యులతోపాటు అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రాజ్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

దేశభక్తి కలిగి ఉండాలి : జిల్లా అదనపు ఎస్పీ

మెదక్ క్రైం: జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ రామచంద్రారెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాల ఆవిర్భావం అనంతరం తొలిసారిగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్‌ఐ నగేష్, డీసీఆర్‌బీ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో....

జిల్లా కోర్టులో సెషన్ జడ్జి రాజ్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అలరించిన విద్యార్థుల ప్రదర్శనలు.. ఆకట్టుకున్న శకటాలు

మెదక్ అర్బన్/ మెదక్ క్రైం: జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉపసభాపతి, ఎమ్మెల్యే మధన్‌రెడ్డి, కలెక్టర్ భారతిహోళికేరి, ఎస్పీ చందనాదీప్తి, జిల్లా అధికారులు సాంస్కృతిక ప్రదర్శనలను వీక్షించారు.

తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థులు 'చెట్టు.. చెట్టమ్మను నేనురా..' అని హరితహారంపై, గురుకుల బాలికల పాఠశాలకు చెందిన 150 మంది విద్యార్థినులు పర్యావరణాన్ని పరిరక్షించాలని, మంబోజిపల్లి గీతా స్కూల్ జాతీయ పతాక రంగులను వరిస్తూ 120మంది విద్యార్థులతో చేసిన నృత్యాలు అందరినీ అలరింపజేశాయి. సాంస్కృతిక ప్రదర్శనను ఏర్పాటు చేసిన విద్యాశాఖ అధికారి సరోజినిదేవి, డీఎస్‌వో రాజిరెడ్డి, నోడల్ అధికారి మధుమోహన్‌ను అభినందించారు.

శకటాల ప్రదర్శన

వివిధ ప్రభుత్వశాఖలు ప్రదర్శించిన శకటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అటవీ శాఖ హరితహారంపై, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గ్రామీణ తాగు నీటి సరఫరా, పారిశుధ్య విభాగం డిపార్టుమెంట్ శకటాలు ప్రదర్శించాయి.

స్టాల్స్‌ను తిలకించిన ఉపసభాపతి..

ప్రభుత్వ శాఖల పనితీరును వివరిస్తూ స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. వైద్య ఆరోగ్య శాఖ, అటవీ శాఖ, మత్స్య శాఖ, పశుసంవర్ధక, డీఆర్‌డీఏ శాఖలు స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. ఆయా స్టాల్స్‌ను డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, కలెక్టర్ భారతి హోళికేరి, ఎస్పీ చందనాదీప్తి తిలకించారు. అంతకుముందు కార్పొరేషన్‌లో వివిధ పథకాల కింద ఎంపికైన వారికి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేసీ సురేశ్‌బాబు, వివిధ శాఖల అధికారులు రామానుజచార్యులు, సీతారామారావు, పద్మజారాణి, సరోజినిదేవి, మెంచు నగేష్, కోటాజి, సుధాకర్, వసంత, తహసీల్దార్లు యాదగిరి, సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, వైస్ చైర్మన్ అశోక్, ఏఎంసీ చైర్మన్లు కృష్ణారెడ్డి, నరేందర్, ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ లావణ్యారెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటం, విద్యార్థుల నృత్య ప్రదర్శన

సినిమాలు

నర్సాపూర్

సాయి	జయ జానకీనాయక
శ్రీనివాస	నేనేరాజు నేనే మంత్రి

రామాయంపేట

సంతోష్	నక్షత్రం
సాయిరామ్	ఫిదా

పెద్దశంకరంపేట

లక్ష్మి	జయ జానకీనాయక

మెదక్

సినీమ్యాక్స్	ఫిదా
గంగినేని	నేనేరాజు నేనే మంత్రి
సాగర్	లై



పతకాలను సాధించిన విద్యార్థులు

కరాటే పోటీల్లో మెదక్ విద్యార్థుల ప్రతిభ

మెదక్ అర్బన్: ఫస్ట్ నేషనల్ లెవల్ కరాటే పోటీల్లో మెదక్ పట్టణ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని కరాటేమాస్టర్ దినకర్ తెలిపారు. హైదరాబాద్‌లోని బోడుప్పల్ సిద్ధివినాయక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కరాటే పోటీలకు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతరరాష్ట్రాల నుంచి 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో మెదక్ పట్టణానికి చెందిన లిఖిత్‌కుమార్, సాయిసుధీర్, హర్షవర్దన్, సాంస్కృత్, శ్రీశైలం, శివసాయి, సాయిచంద్రలు కాంస్య పతకాలను సాధించారు. స్పారింగ్ విభాగంలో లిఖిత్ ఎబినేజర్, హర్షిత్ (వెండి), విశ్వం, రవితేజ(కాస్యం), సీనియర్ స్పారింగ్ విభాగంలో వివేక్, తేజవర్ధన్(వెండి), సాయిరేవంత్, భానుతేజ (కాస్యం) పతకాలను సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులన కరాటే మాస్టర్లు నగేష్, ప్రతాప్‌సింగ్, రియాజ్, అశోక్, సంతోష్, నవీన్, విద్యాసాగర్ అభినందించారు.

'కులవృత్తులకు ప్రభుత్వం పెద్దపీట'

పెద్దశంకరంపేట : కులవృత్తులకు టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ప్రోత్సహిస్తోందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దశంకరంపేట మండల పరిధిలోని మాడ్చెట్‌పల్లిలో 56 యూనిట్ల గొర్రెలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంగమేశ్వర్, ఎంపీటీసీలు వేణుగోపాల్‌గౌడ్, సుభాష్‌గౌడ్, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు విజయరామరాజు, ఎంపీటీసీ పాపమ్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ

పెద్దశంకరంపేట:పెద్దశంకరంపేట మండల పరిధిలోని బుజ్రాన్‌పల్లిలో నిర్వహిస్తున్న లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠోత్సవాలలో మొదటి రోజు మంగళవారం జహీరాబాద్ మాజీ ఎంపీ సురేశ్‌షెట్కార్ పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు

'ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత'

పెద్దశంకరంపేట: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరు తుందని పెద్దశంకరంపేట ఎంపీపీ రాయినిసంగమేశ్వర్ అన్నారు. మంగళవారం పేటలోని వేణుగోపాలస్వామి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం మనగుడి ఆధ్వర్యంలో నిర్వమించిన గోపూజ కార్యక్రమంలో పాల్గొని గోమాతకు ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగం శ్రీనివాస్, ఎంపీటీసీలు వేణుగోపాల్‌గౌడ్, సుభాష్‌గౌడ్, సుశీల, ఆలయ పూజారి మురళిపంతులు, రాంచంద్రాచారి, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జెండా పండుగ







అల్లాదుర్గంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం నవభారత ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అల్లాదుర్గం పోలీస్‌స్టేషన్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేస్తున్న పోలీసులు, స్కౌట్ విద్యార్థులు, రేగోడు మండల పరిషత్ వద్ద జెండావిష్కరణ చేస్తున్న ఎంపీపీ మమత

అల్లాదుర్గం : ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలు రెపరెపలాడాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల పరిషత్ అధ్యక్షురాలు రాంగారి ఇందిరా లక్ష్మీనారాయణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ అమీనోద్దీన్, పోలీస్ సర్కిల్ కార్యాలయం వద్ద సీఐ రవీందర్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మహ్మద్‌గౌస్, పీఆర్ డివిజన్ కార్యాలయంలో డిప్యూటి ఈఈ నర్సింగ్‌రావు, ఈజీఎస్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో విద్యాసాగర్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం చంద్రశేఖర్, ఎమ్మార్సీ కార్యాలయం ఇన్‌చార్జి ఎంఈవో పోచయ్య, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద డాక్టర్ చంద్రశేఖర్, గ్రామ పంచాయతీ కార్యాలయం సర్పంచ్ రాణమ్మ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యప్రకాష్, జిల్లా పరిషత్(బాలుర) ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనుంజయగౌడ్, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేశం, గ్రంథాలయం ఎదుట లైబ్రేరియన్ లక్ష్యయ్య జాతీయ పతాకాలను ఎగురవేయగా టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట పార్టీ అధ్యక్షుడు సుభాష్‌రావు దేష్‌పాండే జెండాను ఎగురవేశారు.

రేగోడులో

రేగోడు:ప్రభుత్వకార్యాలయాలు పాఠశాలలు, పార్టీ కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఆర్పీసింగ్, మండలపరిషత్ కార్యాలయంవద్ద ఎంపీపీ మమత, పోలీస్‌స్టేషన్‌వద్ద ఎస్ఐ జానయ్య, వ్యవసాయ సంఘం కార్యాలయం వద్ద చైర్మన్ శ్యాంరావు, గాంధీచౌక్, గ్రంథాలయం, గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ సునీతానారాయణ, కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంవద్ద పార్టీఅధ్యక్షుడు రాధాకిషన్‌గుప్త, యూత్‌కాంగ్రెస్ కార్యాలయంవద్ద అధ్యక్షుడు చోటుమియా, బీజేపీ కార్యాలయంవద్ద పార్టీ అధ్యక్షుడు నర్సింలు, క్రిష్ణమోడల్ పాఠశాలవద్ద ప్రిన్సిపాల్ మంజూరి కేజీబీవీ వద్ద ప్రత్యేకాధికారి స్వయంప్రభ, టీఆర్ఎస్‌పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు సంగమేశ్వర్‌రెడ్డి జెండా ఆవిష్కరణను చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సర్దార్, ఎంపీడీవో బస్వనప్ప, ఏఎస్ఐ నారాయణ, దేవేందర్‌రావు, డీలర్ల సంఘం అధ్యక్షుడు తదితరులు ఉన్నారు.

పేటలో

పెద్దశంకరంపేట : పేట తహసీల్దార్ కార్యాలయంవద్ద తహసీల్దార్ పద్మారావు, ఎంపీడీవో కార్యాలయంవద్ద ఎంపీపీ రాయిని సంగమేశ్వర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ విజయరావు, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, గాంధీచౌక్ వద్ద సర్పంచ్ జంగం శ్రీనివాస్, ఆర్‌వీఎస్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గంగారెడ్డి, శిశుమందిర్‌లో అధ్యక్షుడు దాదిగారి గంగాధర్, రజకసంఘం కార్యాలయంవద్ద అధ్యక్షుడు విజయరామరాజు జాతీయ జెండాను ఎగురవేశారు.

హవేళీఘణపూర్‌లో

హవేళీఘణపూర్: మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో నాగమాధురి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ, వెటర్నరీ ఆస్పత్రిలో డాక్టర్ లక్ష్మణ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీకాంత్, స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సునీతాసాయిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సర్దన, కూచన్‌పల్లి, హవేళీఘణపూర్, బూర్గుపల్లి, రాజిపేట ఉన్నత పాఠశాలల్లో వేడుకలను నిర్వహించారు.

టేక్మాల్‌లో

టేక్మాల్:తహసీల్దార్ కార్యాలయంవద్ద తహసీల్దార్ ముజ్‌ఫర్‌హుస్సెన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎల్లాగౌడ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అంజమ్మ, మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈవో నర్సింలు, గ్రామ పంచాయతీవద్ద సర్పంచ్ వలరక్ష్మి, అంబేద్కర్ విగ్రహంవద్ద ఎంపీటీసీ సరోజ, ఆయాయువజన సంఘాలవద్ద అధ్యక్షులు శివకుమార్, భాస్కర్, మజార్, శేషుతోపాటు పాఠశాలలవద్ద ప్రధానోపాధ్యాయులు మిజ్బావొద్దిన్, దుర్గమ్మ, అంగన్‌వాడి కేంద్రాల వద్ద బుజ్జమ్మ, రాజేశ్వరి, ప్రేమలత, లక్ష్మిలు పాల్గొన్నారు.





పెద్దశంకరంపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ సంగమేశ్వర్, టేక్మాల్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ ఎల్లాగౌడ్

'రామాయంపేట' సుందరీకరణకు ఏర్పాట్లు

• డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట: రామాయంపేట పట్టణాన్ని సుంద రీకరణ చేయనున్నట్లు డిప్యూటీస్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రమైన రామాయంపేటలో మంగళవారం నిర్వహించిన మార్కండేయ ఆలయ ప్రతిష్ఠ వేడుకలకు హాజరుకాగా ఆలయ కమిటీ చైర్మన్ మద్దెల సత్యనారాయణ దంపతులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. మూడురోజులపాటు నిర్వహించే ఆలయ వేడుకల్లో పాల్గొనడం తనకు లభించిన అధృష్టమని డిప్యూటీస్పీకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామా యంపేట పట్టణంలో చాలారోజులుగా ఇరుకురోడ్లు ఉన్నందున వాహనదారులకు తీవ్ర ఇబ్బందులేర్పడుతు న్నాయన్నారు. రోడ్ల వెడల్పును చేయనున్నామని, ప్రజలు సహకరించాలని అభ్యర్థించారు. రామాయంపేట పట్టణాన్నిఅందంగా తీర్చిదిద్దడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. మల్లెచెరువు అభివృద్ధి కోసం మిషన్‌కాకతీయ ద్వారా నిధులు మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. అదేవిధంగా కులసంఘాలకు కమ్యునిటీహాళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరుచేయనున్నట్లు వెల్లడించారు. రామాయంపేట పట్టణ పద్మశాలీసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆలయ ప్రతిష్ఠ కార క్రమంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్‌వెంట ఎంపీపీ పుట్టి విజయలక్ష్మి, సర్పంచ్ నీరుడి ప్రభావతి, మం డలపరిషత్ ఉపాధ్యక్షుడు జితేందర్‌గౌడ్, పుట్టి యాదగిరి, ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణతో పాటు ప్రజాప్రతినిధులు, పద్మశాలీ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఆలయ ఆవరణలో మాట్లాడుతున్న ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

చిన్నశంకరంపేట:కృష్ణాష్టమి వేడుకలు కన్నులపండువగా కొనసాగాయి. మంగళవారం మండల కేంద్రంలో గోకులంసంస్థ ఆధ్వర్యంలో గణపతి ఆలయంనుంచి కృష్ణమందిరం వరకు ఊరేగింపు, పల్లకీసేవ జరి గింది. ఈ కార్యక్రమంలో గోకులం వ్యవస్థాపకులు యాదగిరి యాదవ్, నాయకులు పాండరిగౌడ్, శ్రీమాన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, పడాల సిద్దిరాములు, టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పట్లోరిరాజు, సర్పంచులు సాన సత్యనారాయణ, కుమార్, యాదవ సంఘం నాయకులు ముల్కల రాములు, దూడ రాములు, ఎల్క మల్లేశం, సిద్ది రాములు, వంజరి మోహన్, మైసమ్మ, డీలర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరణ అనంతరం వివిధ వేషధారణలో చిన్నారులు

ఘనంగా సిద్దార్థ్ విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవం

మెదక్ అర్బన్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని స్థానిక వెంకట్రావ్‌కాలనీలోని సిద్దార్థ్‌మోడల్ హైస్కూల్, బ్రాహ్మణవీధి లోని సిద్దార్థ్ కిడ్స్ కింగ్‌డం, సిద్దార్థ్ జూనియర్ కళాశాల, వెంటేశ్వర కాల నీలో సిద్దార్థ్ విజిడమ్, మాచవరం హైస్కూల్‌ల్లో సిద్దార్థ సంస్థల అధినేత కె. శ్రీనివాస్‌చౌదరి జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను మంగళవా రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌చౌదరి, ప్రిన్సిపాల్ సంధ్యారాణి మాట్లాడుతూ దేశస్వాతంత్ర్య ఫలాలను ఉపయోగించుకొని తమ బాధ్యతలను గుర్తెరిగి భారతదేశ భావిభారత ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన ఆలయాలు



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

మెదక్ అర్బన్: పవిత్ర శ్రావణమాసంలోని చివరి మంగళవారాన్ని పురస్కరించుకొని స్థానిక సత్యసాయి మందిరంలో, రేణుకాఎల్లమ్మ ఆల యంలో కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయాలు కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి సభ్యులు రుక్మిణి, లక్ష్మిదేవి, పీఆర్‌వో మంగ శం కర్‌గౌడ్, రేణుకా ఎల్లమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు మదూర్ కృష్ణ, భజన మండలి కన్వీనర్ పాతూరి కృష్ణాగౌడ్, మంగ అశోక్‌గౌడ్, నాగభూషణం గౌడ్, ముత్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పతాకాన్ని ఎగురవేయని అంగన్‌వాడీ టీచర్‌పై ఫిర్యాదు

అల్లాదుర్గం :అల్లాదుర్గంలోని గాండ్లబావి గిరిజనతండా అంగన్‌వాడీ కేంద్రంలో స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించని టీచర్‌పై మంగళవారం తండావాసులు ఐసీడీఎస్ సీడీపీవోకు ఫిర్యాదుచేశారు. ఈ కేంద్రంలోని టీచర్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించకుండా నిర్లక్ష్యం వహిం చిన విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి టీచర్‌పై చర్యలు తీసుకో వాలని తండావాసులు కోరారు.

ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణి

మెదక్ రూరల్: స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని జమాతె ఇస్లామి హింద్ మెదక్‌శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆస్ప త్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సీఎస్ఐ ఆవరణలో గల సంధ్యానిలయంలో వృద్ధులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జమాతె ఇస్లాంహింద్ మెదక్‌శాఖ అధ్యక్షుడు అజీజ్ అహ్మద్, ఇస్రాన్, ఫాజీల్, జాకి, అమిరొద్దీన్, తాహెర్, ఆబేద్‌అలీ, జుబేర్, యూసుఫ్, ఫయా జ్, సమీర్, ఇమ్రాన్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న జమాతెఇస్లాం సభ్యులు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా







మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, వార్డులో జాతీయ జెండాను ఎగురవేస్తున్న వైస్ చైర్మన్ రాగి అశోక్, ఆర్డీవో కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీవో మెంచు నగేష్

• పలుచోట్ల జెండా ఎగురవేసిన అధికారులు

మెదక్‌అర్బన్: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలు మంగళవారం ఘనంగా జరిగాయి. అంతటా మువ్వన్నెల జెండా రెపరెపలాడాయి. మెదక్ పట్టణం లో వేడుకలు ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో మెంచు నగేష్, ఇరిగే షన్ కార్యాలయంవద్ద ఈఈ ఏసయ్య, ప్రభుత్వ ఏరి యాఆసుపత్రి వద్ద డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా పాఠ్య పుస్తకాల కేంద్రం వద్ద మేనేజర్ లక్ష్మీనర్సింహాగౌడ్, త హసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ యాదగిరి, మత్స్యకార్యాలయం వద్ద ఏడీ లక్ష్మీనారాయణ, మార్కె ట్‌యార్డు కార్యాలయం వద్ద ఏఎంసీ చైర్మన్ కృష్ణారెడ్డి, టీఎన్జీవో భవన్‌వద్ద కో కన్వీనర్ భూపాల్‌రెడ్డి, లయన్స్ క్లబ్‌ఆఫ్ రాయల్స్‌ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు కాశీనాథ్ జెండాను ఆవిష్కరించారు. అలాగే పట్టణంలోని అన్ని వార్డుల్లో అంగన్‌వాడీ, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మహిళలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద



జెండాను ఆవిష్కరిస్తున్న గీతా పాఠశాల కరస్పాండెంట్ మాధవి

సంబంధిత అధికారులు ప్రభుత్వ, ప్రైవేటుకళాశాలల్లో, యువజన, కులసంఘాల భవనాలవద్ద జాతీయ జెం డాను ఎగురవేశారు.

మున్సిపల్ వార్డుల్లో

మెదక్ మున్సిపాలిటీ: మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ జాతీయజెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళుల ర్పించారు. 2వ వార్డు జంబికుంటలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాగిఅశోక్, 9వవార్డు జీకేఆర్‌పార్కులో కాంగ్రెస్ పార్టీమున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మేడి మధుసూదన్‌రావు, తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జిల్లాకన్వీనర్ బట్టి జగపతి, 1వవార్డు తారకరామనగర్ కాలనీలో కౌన్సి లర్ తిమ్మన్నగారి అనిల్‌కుమార్‌తోపాటు ఆయావా



మార్కెట్‌కమిటీలో జెండాను ఆవిష్కరిస్తున్న ఆకిరెడ్డి కృష్ణారెడ్డి

ర్డుల్లో మహిళా కౌన్సిలర్లు జాతీయజెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో కమిషనర్ ప్రసాద్‌రావు, కౌన్సిలర్లు కండెల నాగయ్య, ఆర్‌కె శ్రీనివాస్, సోహెల్, ఐతారం నర్సింలు, చంద్రకళ, రాధాబాయి, విజయలక్ష్మి, జెల్ల గాయత్రి, దొంతి విజయలక్ష్మి, గోదల కృష్ణ, కండెల సాయిలు, ఏనుగుల రాజు, గోవింద్, రవిలతో పాటు టీడీపీ నాయకులు అఫ్జల్, దాయర లింగం, కసిరెడ్డి మాణిక్యరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మేడి మధుసూదన్‌రావు, దుర్గాప్రసాద్, భవానీప్రసాద్, కొండ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

గీతా పాఠశాలలో

మెదక్ రూరల్: మంభోజిపల్లి గీతాస్కూల్‌లో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల కరస్పాండెంట్ మాధవి రామాంజనే యులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా దేశంకోసం ప్రాణాలు త్యాగంచేసిన స్వాతంత్ర్య సమర యోధుల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గీతాస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

మెదక్‌లో

మెదక్‌రూరల్:స్వాతంత్ర్య సంబరాలు మండలం లో ఘనంగా నిర్వహించారు. మెదక్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మీకిష్టయ్య జెండాను ఆవి ష్కరించారు. మార్కెట్‌కమిటీ కార్యాలయంలో చైర్మన్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి జెండాను ఆవిష్కరించారు. రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ రామకృష్ణ పీఆర్ కార్యాలయంలో ఈఈ, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో, ఎంఈవో కార్యాలయంలో నీలకంఠంతో పాటు అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

భారీ బైక్‌ర్యాలీ

మెదక్ అర్బన్: మంగళవారం జిల్లా కేంద్రంలో మెదక్‌యూత్ ఆధ్వర్యంలో జాతీయజెండాను పట్టుకొని యువకులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని రామాలయం, రాందాస్‌చౌరస్తా, పాతబస్టాండ్, ఆటో నగర్, గోల్కొండ, జేయన్‌రోడ్, మార్కెట్, పిట్లంబేస్, చమాన్, హెడ్ పోస్టాఫీస్‌తో పాటు ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో యూత్ సభ్యులు శివ, దుర్గారాజ్, సతీష్, సునీల్, నరేశ్, అఖిల్, రవి, దత్తు, శేఖర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో

చిన్నశంకరంపేట:మండలకేంద్రంలోని అమరవీ రుల స్తూపం వద్ద టీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు రాజు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ ప్రకాశ్‌గౌడ్, కస్తూర్బా పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ గీత, మోడల్‌స్కూల్ వద్ద ప్రిన్సిపాల్ శ్రీదేవి, తహసీల్దార్ కార్యాలయం వద్ద



మెదక్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

తహసీల్దార్ సహదేవ్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కృపావతి, ప్రభుత్వఆస్పత్రి వద్ద డాక్టర్ సవిత, ఎస్టీహాస్టల్ వద్ద వార్డెన్ సత్యనారాయణ, ఎస్సీ హాస్టల్ వద్ద వార్డెన్ జనార్దన్, జడ్పీహెచ్‌ఎస్ వద్ద హెచ్‌ఎం రమేశ్, ఐకేపీ వద్ద ఏపీఎం వెంకటస్వామి, ఆయా ప్రభుత్వ కార్యాలయ వద్ద ప్రజాప్రతినిధులు, అధికా రులు జాతీయ జెండాను ఎగురవేశారు.

పాపన్నపేటలో

పాపన్నపేట:మండలంలోని ఎంపీపీ కార్యాల యంలో ఎంపీపీ పవిత్ర, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రాములు, ఆయా పార్టీ కార్యాల యఆాల వద్ద పార్టీల అధ్యక్షులు జెండాను ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీలనాయకులు, ఉపాధ్యాయులు, యువజన సం ఘాలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.







లయన్స్ క్లబ్ ఆఫ్ రాయల్స్ ఆధ్వర్యంలో, ఏరియా ఆస్పత్రి వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం, కొండాపూర్‌లో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లను అందిస్తున్న యువకుడు

అందరి సహకారంతోనే జిల్లా స్థాయిలో అవార్డు

●నర్సాపూర్ ఆర్డీవో వెంకటేశ్వర్లు

నర్సాపూర్: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఆర్డీవోగా అవార్డు అందుకోవడం అందరి సహకారంతో సాధ్యమైందని నర్సాపూర్ ఆర్డీవో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం మెదక్‌లో డిప్యూటీస్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. నర్సాపూర్ డివిజన్‌లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంలో 444 మందికి రూ.5కోట్ల వరకు ఆర్థికసహాయం అందించామన్నారు. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టుకు భూసేకరణ కార్యక్రమం వేగవంతంగా పూర్తిచేశామని, నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో వివాదస్పదంగా ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చేయడమే కాకుండా ఒకేచోట ఐదువందల డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించడానికి ఈ మధ్యనే మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. వీటన్నింటితో పాటు రెవెన్యూ పరమైన చిక్కులు తొలగించడానికి చేపట్టిన కార్యాచరణ డివిజన్‌లో వేగవంతంగా నిర్వహించడం అవార్డు రావడానికి ప్రధాన కారణాలని ఆర్డీవో వెంకటేశ్వర్లు తెలిపారు. అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందని ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను పెంచిందని ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి అందరిసహకారంతో ముందుకు వెళ్తానని ఆయన పేర్కొన్నారు.

శివ్వంపేటలో లక్ష్మారెడ్డి వర్ధంతి

శివ్వంపేట: మండల కేంద్రమైన శివ్వంపేటలో మాజీ మంత్రి సునీతారెడ్డి భర్త మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి 18వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదాగౌడ్, సుదర్శన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, హరిశంకర్‌గౌడ్, సత్తయ్య, సత్యనారాయణ, రాంచందర్, ఆచారి, అంజయ్య, రాజలింగంపాల్గొన్నారు.

గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే



గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

నర్సాపూర్‌రూరల్: నర్సాపూర్ మండలంలోని లింగాపూర్ గ్రామంలో మంగళవారం జాతిపిత మహాత్మగాంధీ విగ్రహాన్ని జడ్పీ చైర్‌పర్సన్ రాజమణిమురళీధర్‌యాదవ్, ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు ఆవిష్కరించారు. సర్పంచ్ సువర్ణఅశోక్‌గౌడ్ కుమారుడు స్మారకార్థం ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు గ్రామ చౌరస్తాలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, ఎంపీపీలు శ్రీనివాస్‌గౌడ్, హరికృష్ణ, తహసీల్దార్ మనోహర్‌చక్రవర్తి, ఎంపీడీవో శ్రవణ్‌కుమార్, సర్పంచ్ సువర్ణఅశోక్‌గౌడ్, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, హబీబ్‌ఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు భిక్షపతి, నగేశ్ పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో బోరుబావి తవ్వకం

చిలప్‌చెడ్: మండల పరిధిలోని చిట్కూల్ కస్తూర్బాగాంధీ పాఠశాలలో నీటి సమస్య ఉన్నందున విద్యార్థినుల సమస్యను పరిష్కరించుటకై ఎంపీపీ పద్మానర్సింహ్మారెడ్డి చేతులమీదుగా బోరుబావి తవ్వకాన్ని ప్రారంభించారు. విద్యార్థినులకు దుస్తులు పంపిణీ చేశారు. ఎంపీటీసీ నారాగౌడ్, సర్పంచ్ సాయమ్మబాలయ్య, టీఆర్‌ఎస్ నాయకులు గోపాల్‌రెడ్డి, దుర్గానాయక్, సుధాకర్, అఖిల్, పుణ్య పాల్గొన్నారు.

జగ్గంపేట్‌లో 'బేటీ బచావో.. బేటీ పడావో'

చిలప్‌చెడ్: మండల పరిధిలోని జగ్గంపేట్ గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అనంతరామాగౌడ్ అధ్యక్షతన వహించగా, బాలికలు నాయకులకు రాఖీలు కట్టించి బాలికలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. నీటి పారుదల సంఘం చైర్మన్ సిద్ధాగౌడ్, మాజీ సర్పంచ్ పోచయ్య, అంగన్‌వాడీ టీచర్ షైనాజ్ బేగం పాల్గొన్నారు.

ఘనంగా మువ్వన్నెల జెండా పండుగ



జెండా ఆవిష్కరణ చేస్తున్న మాజీ మంత్రి సునీతారెడ్డి



జెండా ఆవిష్కరణ చేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్



జెండా ఆవిష్కరణ చేస్తున్న ఎంపీపీ రజిని

నర్సాపూర్: 71వ స్వాతంత్ర దినోత్సవం పురష్కరించుకుని నర్సాపూర్‌లో మంగళవారం జెండావిష్కరణ కార్యక్రమం కన్నులపండువగా జరిగింది. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు, మున్సిఫ్‌కోర్టులో జడ్జి పవన్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మనోహర్, ఎంపీడీవో వద్ద ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, పోలీస్‌స్టేషన్ సీఐ తిరుపతిరాజ్, అటవీశాఖ వద్ద ఎఫ్ఆర్‌వో రాఘవేందర్‌రావు, గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ వెంకటరమణారావు, గాంధీ విగ్రహం వద్ద నారాగౌడ్, నీటిపారుదల శాఖ వద్ద డీఈఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ సబ్‌డివిజన్ వద్ద డీఈఈ వేణుగోపాల్, సీజేఆర్ విగ్రహం వద్ద మన్నెవీరేశం ప్రభుత్వాసుపత్రి వద్ద సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్ జెండావిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మాజీ మంత్రి, డీసీసీ అధ్యక్షురాలు సునీతారెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు.

మైనార్టీ రెసిడెన్షియల్ విద్యార్థుల ర్యాలీ

నర్సాపూర్ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు పట్టణంలో ప్రధాన వీధులలో నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేక దుస్తులు ధరించి బ్యాండు చప్పుళ్లతో ఈ ర్యాలీ నిర్వహించారు. నర్సాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

చిలప్‌చెడ్‌లో

చిలప్‌చెడ్: మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీలు, పాఠశాలల వద్ద జాతీయ జెండాలు ఎగురవేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిలప్‌చెడ్ తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సాదత్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ మల్లయ్య, ప్రాథమిక ఉన్నత పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలు ఎగురవేశారు. స్వచ్ఛభారత్‌పై ప్రతిజ్ఞ చేశారు. ఎంపీపీ పద్మానర్సింహారెడ్డి, ఎంపీటీసీలు లలితధర్మారెడ్డి, టీఆర్‌ఎస్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, నాయకులు దుర్గారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బెస్త లక్ష్మణ్, అజ్జమర్రి సర్పంచ్ నగేశ్, జగ్గంపేట సర్పంచ్ అనంతరామాగౌడ్, వీఆర్‌వోలు నగేశ్, ఉస్మాన్‌ఆలీ, సంజీవులు, ఎల్లయ్య, పాల్గొన్నారు.

కౌడిపల్లిలో

కౌడిపల్లి: కౌడిపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలను ఎగురవేశారు. మంగళవారం కౌడిపల్లి మండల కేంద్రంలో డీసీసీబీ వైస్ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ అధ్యక్షురాలు చిలుముల పద్మానర్సింహారెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీశైలం, ఎస్‌ఐ శ్రీనివాస్, ఎస్‌బీఐ మేనేజర్ మధు, వ్యవసాయ అధికారి రాజు, బీసీ హాస్టల్ వార్డెన్ బాల్‌రాజ్, ఎస్సీ వార్డెన్ గోవింద్, హెచ్‌ఎం దిలీప్‌సింగ్‌ఠాగూర్, మాధవీలత, కౌడిపల్లి సర్పంచ్ బీస కాంతపురుషోత్తం, మహ్మద్‌నగర్ సర్పంచ్ దివ్యమహిపాల్‌రెడ్డి ఆయా కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఎగురవేశారు. అదేవిధంగా కౌడిపల్లి దళిత కాలనీలో దళిత సంఘం అధ్యక్షుడు కటావు భూమయ్య, ఉపాధ్యక్షుడు డబ్బి ఏసు, జాలిగారి లచ్చయ్య, కిష్టయ్య దళిత కమ్యూనిటీ కార్యాలయం ఎదుట జెండాను ఎగురవేశారు. ఎంపీపీ ఉపాధ్యక్షుడు సున్నం సతీష్, నాయకులు శివాంజనేయులు పాల్గొన్నారు.

శివ్వంపేటలో

శివ్వంపేట: స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శివ్వంపేట మండలంలో అన్ని గ్రామాలలో జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన శివ్వంపేట ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ యునూస్, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో బుచ్యానాయక్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ గంగరాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ స్వర్ణలత, పశువైద్యశాల వద్ద డాక్టర్ విశ్వనాథ్, గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ స్రవంతినవీన్‌గుప్తా, గాంధీ విగ్రహం వద్ద మాజీ సర్పంచ్ కృష్ణాగౌడ్ జెండాఎగురవేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డి.చంద్రాగౌడ్, జడ్పీటీసీ కమలాపూల్‌సింగ్, ఎంపీడీవో కౌసల్యాదేవి, కో ఆప్షన్‌మెంబర్ దావూద్, రమేశ్‌గుప్తా, మన్సూర్, సుదర్శన్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రవీందర్‌గౌడ్,యాదాగౌడ్,హరిశంకర్‌గౌడ్ పాల్గొన్నారు.



జెండావిష్కరణ చేస్తున్న ఎంపీపీ హరికృష్ణ

ప్రజాప్రతినిధులు, అధికారుల ప్రతిజ్ఞ

స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ కమలాపూల్‌సింగ్, ఎంపీడీవో కౌసల్యాదేవి, తహసీల్దార్ యునూస్‌లతో పాటు నాయకులు, అధికారులు కలిసి 2022 నాటికి సరికొత్త భారతవనిని నిర్మిద్దామని ప్రతిజ్ఞ చేశారు.

కొల్చారంలో

కొల్చారం: ఊరూరా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. కొల్చారం మండలంలోని అన్ని గ్రామాలలో యువజన సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాల ముందు జెండా ఆవిష్కరించారు. మండల పరిషత్ ఆవరణం ఎదుట ఎంపీపీ రజిని, తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ రమేశ్‌తో పాటు వివిధ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల్లో జెండాను ఆవిష్కరించారు. రంగంపేటలో చేనేత సహకార సంఘం వద్ద జిల్లా ఆప్కో డైరెక్టర్ అరిగె రమేశ్ జెండాను ఆవిష్కరించారు.

వందశాతం సంపూర్ణ పారిశుధ్యం

● ఇబ్రహీంపూర్‌ను సందర్శించిన మహ్మద్‌నగర్‌వాసులు

కౌడిపల్లి: సిద్దిపేట జిల్లా ఇబ్రహీంపూర్ వందశాతం సంపూర్ణ పారిశుధ్యం కలిగి ఉన్న గ్రామాన్ని కౌడిపల్లి మండలం మహ్మద్‌నగర్ గ్రామస్థులు పరిశీలించారు. మంగళవారం కౌడిపల్లి ఎంపీడీవో సత్యనారాయణ, మహ్మద్‌నగర్ సర్పంచ్ దివ్యమహిపాల్‌రెడ్డి, కార్యదర్శులు నరేశ్‌కుమార్, ఆంజనేయులుతో పాటు మహ్మద్‌నగర్ గ్రామానికి 62 మంది యువకులు తరలివెళ్లి ఇబ్రహీంపూర్ గ్రామాన్ని పరిశీలించారు. ప్రధానంగా సంపూర్ణ పారిశుధ్యం ఉన్న ఆ గ్రామాన్ని ప్రధాన వీధుల్లో తిరుగుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ గ్రామంలో మురికి కాల్వలు లేకపోవడానికి గల కారణాలను ఆరా తీశారు. ప్రధానంగా స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సంపూర్ణ పారిశుధ్యం సాధించడానికి గల వివరాలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఇబ్రహీంపూర్‌లో సేంద్రియ ఎరువుల తయారీ విధానాన్ని కూడా పరిశీలించారు. ఆ గ్రామంలో ర్యాలీగా తిరుగుతూ మురికి కాల్వలు లేకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన ఇంకుడుగుంతలను వాటి ఆవశ్యకత గురించి గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు.



ఇబ్రహీంపూర్‌లో మహ్మద్‌నగర్ గ్రామస్థుల ర్యాలీ

తూప్రాన్‌లో ఎవెన్యూ ప్లాంటేషన్

● మొక్కలు నాటిన ఆర్డీవో ఓజే మధు


మొక్కను నాటుతున్న ఆర్డీవో మధు

తూప్రాన్: తూప్రాన్ పట్టణంలో మంగళవారం ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమం చేట్టారు. తూప్రాన్ పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ నుంచి అభ్యాస స్కూల్ వరకు కిలోమీటర్ పొడవు ఎవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటుకు నిశ్చయించారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హరితహారంలో ఈ కార్యక్రమం చేపట్టగా, తూప్రాన్ ఆర్డీవో ఓజే మధు మొక్కలు నాటి కార్యక్రమం ప్రారంభించారు. కిలోమీటర్ పొడవున 400 మొక్కలు నాటారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుమనవిజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటేశ్‌యాదవ్, ఉపర్పంచు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని తూప్రాన్ ఆర్డీవో ఓజే మధు పేర్కొన్నారు. మంగళవారం తూప్రాన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద జెండావిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. తగ్గిపోయిన వృక్షాలు, అటవీ సంపదతో పర్యావరణ దెబ్బతిన్నదన్నారు. పర్యావరణ కాపాడుకోడానికి చెట్లు నాటాల్సిన అవసరముందున్నారు. విద్యార్థులు సైతం మొక్కలు నాటి పెంచాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుమన విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులు, పురప్రముఖులు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు


సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐలు

తూప్రాన్: తూప్రాన్ పట్టణంలో దాబా హోటళ్ళు, ప్రధానకూడళ్లలో సీసీ కెమెరాలను పోలీసులు మంగళవారం ఏర్పాటు చేశారు. తూప్రాన్ పట్టణంలోని ప్రధాన కూడళ్లు, దాబా హోటళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ఈమేరకు గతంలో దాబాహోటళ్ళ, ప్రధాన వ్యాపారులతో పోలీసులు సమావేశం నిర్వహించారు. తూప్రాన్ పట్టణంలోని దాబాహోటళ్ళు, హైవే బైపాస్‌లోని దాబాహోటళ్ల వద్ద సీసీ కెమెరాలను మంగళవారం బిగించారు. సీసీ కెమెరాల ఏర్పాటును తూప్రాన్ సీఐ లింగేశ్వర్‌రావు పరిశీలించారు. తూప్రాన్ ఎస్ఐ వర్షాం, మనోహరాబాద్ ఎస్ఐ వరప్రసాద్‌లు పాల్గొన్నారు.

పరికిబండ స్కూల్‌కు కంప్యూటర్ వితరణ

మనోహరాబాద్ (తూప్రాన్): మనోహరాబాద్ మండలం పరికిబండ హైస్కూల్‌కు చార్టర్డ్ అకౌంటెంట్ కంప్యూటర్, ప్రింటర్‌ను మంగళవారం బహూకరించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన పరికిబండ హైస్కూల్ విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందజేయాలని భావించారు. విద్యార్థులకు కంప్యూటర్ అందజేసేందుకు చార్టర్డ్ అకౌంటెంట్ కాపర్తి శివకుమార్, రిటైర్డ్ ఉపాధ్యాయులు కాపర్తి శంకరయ్య, కృష్ణమూర్తిలు ముందుకొచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంజీవరెడ్డి, సర్పంచు పూల అర్జున్‌లకు కంప్యూటర్, ప్రింటర్‌లను బహూకరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యశోదశ్రీనివాస్, ఉపసర్పంచు కర్రె వెంకటేశం పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు


తూప్రాన్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ భాస్కర్


చేగుంట గ్రామ పంచాయతీ వద్ద ఎంపీడీవో అనిల్‌కుమార్ జెండా ఆవిష్కరణ


చేగుంటలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ విజయలక్ష్మి


వెల్దుర్తిలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ సునీత


తూప్రాన్ పీఆర్ కార్యాలయం వద్ద డిప్యూటీ ఈఈ నర్సింలు జెండా ఆవిష్కరణ


తూప్రాన్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రవీందర్‌గుప్త


వెల్దుర్తిలో జెండా ఎగురవేస్తున్న తహశీల్దార్

తూప్రాన్: తూప్రాన్ పట్టణంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పోలీసుస్టేషన్ వద్ద డీఎస్పీ ఎగ్గడి భాస్కర్ జెండావిష్కరణ చేశారు. పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచు శివ్వమ్మ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఉపకార్యనిర్వాహక కార్యాలయం వద్ద డిప్యూటీఈఈ నర్సింలు, విద్యావనరుల కేంద్రం వద్ద ఎంఈవో నర్సింలు, పీహెచ్‌సీ వద్ద డా. సాధన, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు గంగాధర్‌రావు, ఇరిగేషన్ కార్యాలయం వద్ద డిప్యూటీఈఈ శ్రీనివాస్‌రావు, రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద ఆర్డీవో ఓజే మధులు జెండావిష్కరణలు చేశారు. కార్యక్రమంలోజడ్పీటీసీ సుమనవిజయభాస్కర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. తూప్రాన్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించగా, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పల్లెర్ల రవీందర్‌గుప్త, వైశ్య సంఘం వద్ద అధ్యక్షుడు అశోక్, యువజన సంఘాలు, కుల సంఘాల వద్ద జెండావిష్కరణలు నిర్వహించారు. తూప్రాన్‌లోని గీతాస్కూల్, స్మార్ట్‌కిడ్స్ ప్లే స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

తూప్రాన్ మజీద్ వద్ద జెండావిష్కరణ

తూప్రాన్‌పట్టణంలో బస్టాండ్ వద్దున్న మజీద్ వద్ద మంగళవారం ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించింది. మజీద్ వద్ద మైనారిటీలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు సత్తార్, బురాన్, ఉమర్ పాల్గొన్నారు.

మనోహరాబాద్ మండలంలో

మనోహరాబాద్ (తూప్రాన్): మనోహరాబాద్ మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఊరూరా, వాడవాడల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు నజీబ్ అహ్మద్, పోలీసుస్టేషన్‌లో సబ్ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్‌లు జెండావిష్కరణ చేశారు. మనోహరాబాద్ మండలంలో పంచాయతీలలో సర్పంచులు జెండావిష్కరణ చేశారు.

వెల్దుర్తి మండలంలో

వెల్దుర్తి: వెల్దుర్తి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వెల్దుర్తి మండలం మాసాయిపేటలోని ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణ వేయగా ఆకట్టుకుంది. అలాగే తహశీల్దార్ కార్యాలయం వద్ద రాజేశ్వర్‌రావు, మండల పరిషత్ వద్ద ఎంపీపీ సునీత, గాంధీ చౌక్ వద్ద మాజీ ఎంపీపీ శంకర్‌గౌడ్, పోలీస్ స్టేషన్ వద్ద హౌజ్ ఆఫీసర్ సూర్యానాయక్, పశువైద్యం కేంద్రం వద్ద డాక్టర్ రేఖ, వ్యవసాయ శాఖ వద్ద ఏవో రాజునారాయణ, కేజీబీవీ వద్ద ప్రిన్సిపల్ జోష్న, ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ శైలజ, ఎంఆర్‌సీ వద్ద ఎంఈవో యాదగిరి, కళాశాల వద్ద ప్రిన్సిపల్ గోపీలు మువ్వన్నెల జెండా ఎగురవేశారు. మాసాయిపేటలో విజేతలైన విద్యార్థులకు సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సిద్దిరాములుగౌడ్ బహుమతులు అందజేశారు. ఎంజలాల్‌పూర్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, జాతీ జెండాను ఎగురవేశారు. వెల్దుర్తి మండల వ్యాప్తంగా ఘనంగానా స్వాతంత్ర్య వేడుకలు ముగిశాయి.

చేగుంటలో

చేగుంట: 71వ స్వాంతంత్ర్యదినోత్సవ వేడుకలను చేగుంటతో పాటు అన్ని గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గీతా పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల వేషధారణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. చేగుంటలోని ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ అల్లిరమ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ సత్యనారాయణ, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ విజయలక్ష్మి, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీడీవో అనిల్‌కుమార్, మండల విద్యావనరుల కేంద్రం వద్ద ఎంఈవో గంగాబాయి, వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఏవో చైతన్య, ఐకేపీ కార్యాలయం వద్ద మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నర్సమ్మ, మార్కెట్‌కమిటీ వద్ద చైర్మన్ సుజాత, పీఏసీఎస్ వద్ద చైర్మన్ వెంకటేశం, ఎస్సీ బాలుర వసతిగృహం వద్ద వార్డెన్ ఉస్మాన్, బీసీ వసతిగృహం వద్ద వార్డెన్ నర్సారెడ్డి, పశువైద్యశాల వద్ద వైద్యాధికారి శ్రీనివాస్, మోడల్ పాఠశాల వద్ద ఇన్‌చార్జి ప్రిన్సిపల్ గౌస్, ఆర్యవైశ్య సంఘం వద్ద అధ్యక్షుడు నాగరాజు, పద్మశాలి సంఘం వద్ద అధ్యక్షుడు నర్సింలు, వాసవీక్లబ్ వద్ద అధ్యక్షుడు పరంజ్యోతి, లయన్స్‌క్లబ్ వద్ద అధ్యక్షుడు వీరబ్రహ్మం, పీహెచ్‌సీ వద్ద డాక్టర్ వినయ్‌కుమార్, బిరొండాపూర్‌లో సర్పంచ్ ప్రవీణ, వడియారంలో ఈవోపీఆర్డీ ఉమాదేవితో పాటు వివిధ గ్రామాల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులు జాతీయ జెండాను ఎగరవేశారు.

నార్సింగిలో

మండలకేంద్రమైన నార్సింగితో పాటు పలు గ్రామాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అంజమ్మ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ రాజేష్, తహశీల్దార్ కార్యాలయం వద్ద కృష్ణవేణి, రజక సంఘం వద్ద జిల్లా అధ్యక్షుడురాజేష్, నార్సింగి సొసైటీ వద్ద చైర్మన్ తావుర్యానాయక్‌తో పాటు పలువురు వివిధ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగరవేశారు.

మువ్వన్నెల కోడిపిల్లలు


మూడురంగులతో ముచ్చటగా కోళ్లు

చేగుంట: స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల్లో మూడురంగులతో అలంకరించిన కోళ్లు అందరినీ ఆకర్షించాయి. చేగుంటలోని మెదక్ రోడ్డులోని సలీం చికెన్‌సెంటర్ యజమాని తమవద్ద ఉన్న రెండు కోళ్లకు కాషాయం, తెలుపు ఆకుపచ్చ వర్ణాలు వేసి రోడ్డుపై ఉంచడంతో అందరూ వాటిని చూసి ఆశ్చర్యపోతూ సలీంను అభినందించారు.



వందనం చేస్తున్న కలెక్టర్ భారతి, జేసీ సురేశ్‌బాబు



వేడుకలను తిలకిస్తున్న ఎస్పీ చందనాదీప్తి, డిప్యూటీ స్పీకర్ పద్మా, కలెక్టర్ భారతి







పంద్రాగస్టు పండుగ

ఘనంగా స్వాతంత్ర్య సంబరాలు

మువ్వన్నెలు మురిసేలా స్వాత్రంత్య సంబరాలు అంబరాన్నంటాయి. జిల్లా కేంద్రమైన మెదక్‌లోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఉప సభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ విభాగాలు తమ పనితీరును వివరిస్తూ శకటాలను ప్రదర్శించాయి. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం తరపున స్వాతంత్ర సమరయోధుల కుటుంబీకులను ఘనంగా సన్మానించారు.



స్టాల్‌ను తిలకిస్తున్న ఉప సభాపతి, అధికారులు



సమరయోధుల కుటుంబ సభ్యులను సత్కరిస్తూ..



విద్యార్థులకు నగదును అందజేస్తూ..



కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ భారతి హోళికేరి



గౌరవ వందనం స్వీకరిస్తున్న పద్మాదేవేందర్‌రెడ్డి, కలెక్టర్ భారతి హోళికేరి








విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

శకటాల ప్రదర్శన







నృత్యం చేస్తున్న విద్యార్థులు



వేడుకకు హాజరైన విద్యార్థులు

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో ఐదో అక్షరం E
అపసవ్య దిశలో ఐదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
16 1 18 20 14 15 18 3 18 5 1 20 15 18
P A R T N E R C R E A T O R
-1 +1 -2 +1 -3 +1 - 4 -1 +1 -2 +1 -3 +1 - 4
O B P U K F N B S C B Q P N
15 2 16 21 11 6 14 2 19 3 2 17 16 4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాశారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:
1 2 3 4 5 6 6 4 2 1 3 5
C O U S I N N S O C U I
1 2 3 4 5 6 6 4 2 1 3 5
R E A S O N N S E R A O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRP గా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
19 13 9 12 5 12 1 21 7 8
S M I L E L A U G H
+1 +2 +3 +4 +5 +1 +2 +3 +4 +5
T O L P J M C X K M
20 15 12 16 10 13 3 24 11 13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:
9 3 5 2 9 7
I C E B I G
-1 -2 -3 -1 -2 -3
H A B A G D
8 1 2 1 7 4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:
20 1 2 12 5 3 8 1 9 18
T A B L E C H A I R
+1 +3 +5 +7+9 +1 +3 +5 +7+9
U D G S N D K F P A
21 4 7 19 14 4 11 6 16 27
గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ----------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: --------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడీబీఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్

3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు

4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్

5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు

7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్

8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్

10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949

11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65

12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని

13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్

14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్

15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం

16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు



కొమ్ము సుందర్‌రాజు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8

18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం

19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం

21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)

23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ

25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)

26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) అర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ

28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు

29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ

30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24

32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002

33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)

34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ

35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ

36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)

37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)

38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ

39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)

40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ

41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ

42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)

43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ

44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ

45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ

46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ

47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ

48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్

49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్

50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంతమంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిట లాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND FOR FUN CAME CAN CAR AND ARE TOO WHAT

జత పరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

నవ్వుల్ నవ్వుల్

రాంబాబు : !!!!!!!!

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!


మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్‌ఎమ్‌ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్‌ఎమ్‌ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
చెప్పగలరా? : వధువు

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

- SVC Cinemas మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00
- రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
- సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
- శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
- శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
- నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
- రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
- రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
- శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
- శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
- సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15
- స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
- సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
- వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
- అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
- సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
- విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
- కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
- శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
- సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00
- యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15
- శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
- ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

- Asian Laxmikala Cinepride - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15
- Asian SPB Multiplex Kukatpally - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40
- Asian Cinemas Attapur అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
- Asian Radhika Movieplex Kapra కాప్రా 10.40,1.25,4.30,10.30
- Asian Shiva Ganga దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
- Asian Cine Square Uppal - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40
- PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45
- PVR Cinemas Inorbit Mall 10.20,11.25,1.30,4.40,7.50,11.00
- PVR Cinemas RK Complex ఎ/సి - 10.00,4.10,7.40,11.10
- PVR Cinemas Central Mall 10.10,1.20,4.20,7.50,11.00
- PVR Cinemas Froum Mall 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00
- INOX GVK One Mall 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40
- INOX 10.00,1.00,4.05,7.10,10.15
- BIG Cinemas Ameerpet 10.00,1.00,4.10,7.15,10.25
- BIG Cinemas Shameerpet ఎ/సి - 10.00,1.00,7.10,10.20
- Cinépolis Kukatpally 10.00,1.05,4.10,5.00,7.15,10.20
- Cinépolis CCPL - Malkajgiri 10.00,1.05,4.10,7.15,8.00,10.20
- Cinépolis Attapur 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00
- TIVOLI Secunderabad ఎ/సి - 10.40,1.50,4.40,10.50
- Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30
- Miraj Cinemas 10.50,1.50,8.00,11.00
- T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
- BVK Multiplex L.B.Nagar 10.45,1.45,4.45,10.30
- Asian Cinemas - హన్మకొండ 10.30,4.25,10.15
- Geetha Asian - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30
- Warangal - వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25
- SVC ప్రతిమ - కరీంనగర్ 1.50,4.40

SUPERHIT.. నేడే చూడండి



PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00

PVR CINEMAS INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00

PVR CINEMAS CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25

PVR CINEMAS FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40

INOX GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20

INOX M.P. Mall - 9.50,12.50,4.20,7.20,10.20

BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40

Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10

ASIAN SPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15

ASIAN RADHIKA MOVIEPLEX 10.30,4.20,7.20,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40

Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15

MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15

ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25

GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20

SVC CINEMAS కరీంనగర్ - 11.15,7.40,10.25

S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి:

జగదాంబ - ఘట్‌కేసర్ శ్రీప్రేమ - తుక్కుగూడ

కృష్ణ సినిమా - నాగారం సెలక్ట్ - మచ్చబొల్లారం

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS 10.15,1.15,4.15,7.15,10.15

PVR CINEMAS INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.20,1.20,7.45

PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR CINEMAS FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX M.P. Mall ఎ/సి - 10.10,4.05,10.00

BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

T² ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

BVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40

S2 CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC CINEMAS సంగీత - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15

షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలెక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30

జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15

మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి

సాయిపూజ - సూరారం

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్

లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్

భూ రికార్డుల్లో సమూల మార్పులు

- సీఎం కేసీఆర్ సాహసోపేత నిర్ణయం
- దౌలాపూర్‌లో భూ రీసర్వే చరిత్రాత్మకం
- భూములకు కొత్త సర్వే నంబర్లు
- జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డి



దౌలాపూర్ గ్రామస్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రాంరెడ్డి

జగదేవ్‌పూర్: భూ రికార్డుల్లో సమూల మార్పులు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డి పేర్కొన్నారు. జగదేవ్‌పూర్ మండలంలోని దౌలాపూర్ గ్రామంలో జరుగుతున్న భూ రీ సర్వే పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. 1934-36కాలంలో భూములకు సంబంధించి సర్వే జరిగిందని, నాటి నుంచి నేటి వరకు సర్వే చేయకపోవడంతో రెవెన్యూ రికార్డులు, భూ హక్కు పత్రాలన్నీ తప్పుల తడకగా ఉన్నాయన్నారు. రికార్డులు ఒక విధంగా ఉండగా భూ కబ్జాలో మరొకరు ఉంటారని, ఇలా చాలా సమస్యలు తలెత్తుతున్నాయని, వీటి పరిష్కారం కోసం సీఎం కేసీఆర్ భూముల రీ సర్వేకు ఆదేశించి సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో మూడు గ్రామాల్లో రీ సర్వే జరుగుతుందని, దౌలాపూర్‌లో భూ రీ సర్వే పూర్తయితే చారిత్రాత్మకంగా నిలిచిపోతుందన్నారు. రీ సర్వేతో గ్రామంలోని సర్వే నంబర్లన్నీ మారిపోతాయని, పాత నంబర్లతో అనుబంధ సూచిక ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే పక్క పక్క గ్రామాల మధ్య శివారు వివాదం కూడా ఉండదని కలెక్టర్ పేర్కొన్నారు. రైతు ఇంటికి భూమి పత్రాలు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పని చేస్తుందని, పాస్‌పోర్ట్ ఎలాగైతే ఇంటికే వస్తుందో భూ పత్రాలు కూడా అలాగే వచ్చే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో ముత్యంరెడ్డి, స్పాషల్ టెక్నాలజీస్ ఎండీ అంబటి రాము, సర్పంచ్ రమ్యయేసు, డిప్యూటీ తహసీల్దార్ యతీశ్, గ్రామ నాయకులు వంటేరు శ్రీనివాస్‌రెడిఉన్నారు.

గ్రంథాలయానికి రూ. 25వేలు మంజూరు


దౌలాపూర్ గ్రామానికి వచ్చిన కలెక్టర్ వెంకట్రాంరెడ్డిని గ్రామ యువకులు గ్రంథాలయం మంజూరు చేయాలని కోరగా గ్రంథాలయ నిర్వాహణ కోసం రూ. 25వేలు మంజూరు చేశారు.

రైతు మార్కెట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి హరీశ్‌రావు




రైతు మార్కెట్‌లో రైతులతో మాట్లాడుతున్న మంత్రి హరీశ్

గజ్వేల్‌అర్బన్: రాష్ట్ర భారీనీటిపారుదలశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ నగరపంచాయతీ పరిధిలోని పాతూర్ రోడ్‌లో ఇటీవల ప్రారంభించిన రైతు మార్కెట్‌ను మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిద్దిపేట నుంచి హైద్రాబాద్ వెళ్తున్న క్రమంలో రైతు మార్కెట్ వద్ద ఆగి మహిళా రైతులను సమస్యల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ఎండా, వానా తెలియడం లేదు సార్ అని మంత్రి హరీశ్‌రావుకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి హరీశ్‌రావు కూరగాయలు కొనడానికి వచ్చిన వినియోగదారులతో మాట్లాడి హైద్రాబాద్ బయలుదేరి వెళ్లారు.













ఉత్తమ సేవలకు పురస్కారాలు

71వ స్వాతంత్ర్య వేడుకల్లో ఉద్యోగులకు అవార్డులు ప్రదానం చేసిన ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ అర్బన్: ప్రభుత్వ శాఖలో ఉత్తమ సేవ లందించిన జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది 71వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా పురస్కా రాలు అందుకున్నారు. మంగళవారం ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో ఉప సభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి అధికారులు, ఉద్యో గులు సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేసి, అభినందించారు. ఉపసభాపతి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్న వారు వీరే..



హరితమిత్ర జిల్లా స్థాయి అవార్డును డిప్యూటీ స్పీకర్ చేతుల మీదుగా అందుకుంటున్న ఒకటోవార్డు కౌన్సిలర్ అనిల్‌కుమార్



వెంకటేశ్వర్‌రావు ఆర్డీవో నర్సాపూర్

దినేష్ డీఈఈ, మిషన్ భగీరథ

శ్రీదేవి, కలెక్టరేట్ సూపరింటెండెంట్



శశికుమార్ ఐవోఎస్, మెదక్

ప్రదీప్ కలెక్టరేట్ సబ్ ఆర్డినేటర్

రాములు పాపన్నపేట తహశీల్దార్



వెంకట్‌రెడ్డి రామాయంపేట సీఐ

వెంకటరాజాగౌడ్ నర్సాపూర్ ఎస్ఐ

విజయ్‌కుమార్ కానిస్టేబుల్

గంగామణి కానిస్టేబుల్

సూర్యప్రకాశ్ కానిస్టేబుల్, రామాయంపేట

జ్యోతి కానిస్టేబుల్ మెదక్

లక్ష్మీనారాయణ స్పెషల్ బ్రాంచ్ మెదక్

మల్లేషం మార్కెటింగ్ సెక్రటరీ

తులసీరాం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్

దేవయ్య ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్



కె. నాగమణి ఏవో, అల్లాదుర్గం

శోభారాణి ఏవో హవేళీఘణపూర్

హారిక జూనియర్ అసిస్టెంట్

సత్యనారాయణ ట్రైబల్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్

వెంకటేశ్వర్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చేగుంట

సాధన పీహెచ్‌సీ తూప్రాన్

కె. స్వప్న స్టాఫ్ నర్స్ కొడిపల్లి పీహెచ్‌సీ

హరితమిత్ర అవార్డు భుజరంపల్లి

సాదిక్‌అలీ కోఆపరేటివ్ ఇన్‌స్పెక్టర్ మెదక్

నర్సారెడ్డి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్



సత్తయ్య ఎలక్ట్రీషియన్

నర్సింహారావు ఎఫ్‌డీవో మెదక్

వేణుగోపాల్ ఈఈ నర్సాపూర్

సనాషహీన్ ఈఈ వెల్దుర్తి

దనుంజయ్ జూనియర్ అసిస్టెంట్

పద్మలత ఈవో

విఠల్ స్వచ్ఛంద సేవ

సంతోష్ డీఆర్‌డీఏ

నారాయణ డీఆర్‌డీఏ

రాజశేఖర్ ఏపీఎం



రాజ్‌కుమార్ ఏపీవో రామాయంపేట

సురేందర్ ఇంజనీర్ కన్సల్టెంట్

మహిపాల్‌రెడ్డి (ఏపీవో పెద్దశంకరంపేట)

ఉపేందర్ కంప్యూటర్ ఆపరేటర్

ప్రదీప్‌కుమార్ పరిశ్రమల ఎస్ఈ

యాదగిరి ఎక్సైజ్ ఈఎస్ఐ

వెంకటేశ్వర్లు సూపరింటెండెంట్

డాక్టర్‌ప్రజర్ పశువైద్యాధికారి టేక్మాల్

గోపాల్ వెటర్నరీ

సుధాకర్‌రెడ్డి జూనియర్ అసిస్టెంట్



రాఘవరావు పంచాయతీరాజ్

నిలేష్ సమ్రాట్ 108

దుర్గాభవాని మండల సర్వేయర్

రుబీనాపర్వీణ ఏఎంవీఐ

సుశీల (ట్రెజరీ సీనియర్ అకౌంటెంట్)

కుత్బొద్దీన్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

శంతన్‌గౌడ్ సెక్షన్ ఆఫీసర్

యాసిన్ బీట్ ఆఫీసర్

ప్రవీణ్‌కుమార్ ఏఈఈ నర్సాపూర్

సురేశ్ ఏఈ నర్సాపూర్



సుహాసిని హెడ్‌నర్స్ ఏరియా ఆస్పత్రి

రాజేశ్వర్ డీఎస్ఆర్‌సీ కౌన్సిలర్

రాజరాజేశ్వర్(గ్రూప్ ఐకేపీ వెలుగు

ఇందిర (గ్రామీణాభివృద్ధి సంస్థ

అల్లిరాములు హరితమిత్ర తూప్రాన్

చంద్రశేఖర్ (ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తూప్రాన్)

హరితమిత్ర జిల్లా స్థాయి అవార్డు, పెద్దశంకరంపేట)

నరేందర్ (అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ రామాయంపేట)

హరితమిత్ర అవార్డు కాళ్లకల్

మదన్‌లాల్ సీసీ కలెక్టర్